## రిజిస్ట్రేషన్ ఫారం

1. పేరు :
2. హోదా :
3. కళాశాల/విశ్వవిద్యాలయం :
4. చిరునామా :
5. సంచారవాణి :
6. ఈ-మెయిల్ :
7. పరిశోధనా పత్రశీర్షిక :
8. రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు :
   - డి.డి. మొత్తం: రు. :
   - డి.డి. నెం. :
   - బ్యాంక్ పేరు :
   - తేది :
9. డి.డి. వివరాలు : In favour of K.V.N.D. Vara Prasad, payble at Rajahmundry పేరు మీద నిర్దేశిత మొత్తాన్ని డి.డి. తీసి మీ రిజిస్ట్రేషన్ ఫారాన్ని 10th January, 2017 లోపు పంపించాలి.

**e-mail: varaprasadkvnd@gmail.com**

. . .

## ఆర్గనైజింగ్ కమిటి

**చీఫ్ ప్యాట్రన్**

**ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు**
ఉప కులపతి
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

**ప్యాట్రన్స్**

**ఆచార్య అడ్డాడ నరసింహారావు**
కులసచివులు
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

**ఆచార్య కొట్టి శ్రీరమేశ్**
ప్రిన్సిపాల్, ఆర్ట్స్ & కామర్స్ కళాశాల
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

**కన్వీనర్**

**డా|| కె.వి.యన్.డి. వరప్రసాద్**
సహాయ ఆచార్యులు – తెలుగుశాఖ
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

**కో- కన్వీనర్స్**

**డా|| తలారి వాసు**
సమన్వయకర్త – తెలుగుశాఖ

**డా|| టి. సత్యనారాయణ**
సహాయ ఆచార్యులు – తెలుగుశాఖ

**డా|| డి. లక్ష్మీ నరసమ్మ**
సహాయ ఆచార్యులు – తెలుగుశాఖ

# ఆహ్వానం

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి
సౌజన్యంతో

# జాతీయ సదస్సు

**తెలుగుసాహిత్యం - విశ్వకవి రవీంద్రుని ప్రభావం**

**"The Influence of Tagore's Literature on Telugu Literature"**

**2017 జనవరి 28,29 తేదీలు**



*మంజుల శబ్ద శోభితము మానిత భావ పునీత మద్భుత*
*వ్యంజన శక్తి మూలకమునైన రవీంద్ర కవి ప్రణీత గీ*
*తాంజలి గాంచి యాంగ్ల కవితా వనితా విభులైన వారలున్*
*ప్రాంజలులై స్తుతించిరట బ్రహ్మరథంబును బట్టి యెల్లెడన్*

'మహాకవి' గెడ్డాపు సత్యం

**నిర్వహణ**

**తెలుగు విభాగం**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**
**రాజరాజనరేంద్ర నగర్, రాజమహేంద్రవరం - 533 296**

## తెలుగుసాహిత్యం - విశ్వకవి రవీంద్రుని ప్రభావం

## The Influence of Tagore's Literature on Telugu Literature

**తెలుగు అధ్యాపక మిత్రులారా ! నమస్కారం !**

కవులు యశశ్శరీరాలకు జరామరణాలు లేవు అన్నాడు భర్తృహరి మహాకవి. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ (1861-1941) విషయంలో ఇది నిత్య సత్యం. విశ్వకవీంద్రుని సాహిత్యం ప్రపంచాన్ని ఉర్రూతలు ఊగించింది. రవీంద్రుని సాహిత్యం చాలా భాషలలోకి అనువాదమైంది. ఆయన సర్వతోముఖ ప్రతిభావైభవం బెంగాలీ, ఇంగ్లీషు, హిందీ, సంస్కృత భాషలలోనే కాక తెలుగు తదితర భాషాసాహిత్యాలలో కూడా కొట్టవచ్చి నట్లుగా కనిపిస్తోంది. టాగూర్ నోబెల్ బహుమతిని అందు కొని శత వసంతాలు పూర్తయినా ఆయన ప్రభావం తెలుగు సాహిత్యంపై నేటికీ కనిపిస్తూనే ఉంది. విశ్వకవి రచనలను ఆంధ్రీకరించిన తొలికవి శ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రి (1872-1919). విశ్వకవి విశ్వవిఖ్యాత రచన "గీతాంజలి" కావ్యాన్ని ఇప్పటివరకూ సుమారు ఇరవైఆరు మంది కవులు ఆంధ్రీకరించడం ఈ శతాబ్దపు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఇది అనువాద సాహిత్య చరిత్రలో రికార్డు. తెలుగునేలపై ఆయన ప్రభావం ఇంతా అంతా కాదు. ఆయన రాసిన కథలు, నవలలు సుమారు అరవైమందికి పైగా రచయితలు ఆంధ్రీకరించారు. ఈ పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది.

టాగూర్ సారస్వత గంగను తెలుగునేలపై ప్రవహింప చేసిన బెజవాడ గోపాలరెడ్డి, రాయప్రోలు సుబ్బారావు, వేదుల సత్యనారాయణశాస్త్రి, గెడ్డాపు సత్యం వంటి భగీరథులైన సాహితీవేత్తలను స్మరించుకుంటూ తెలుగునేలపై ప్రవర్ధిల్లిన విశ్వకవి రవీంద్రుని సాహిత్యాన్ని పరిశీలించే వేదికగా **"తెలుగు సాహిత్యం - విశ్వకవి రవీంద్రుని ప్రభావం" (The Influence of Tagore's Literature on Telugu Literature)** అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించాలని సంకల్పిస్తున్నాం. టాగూర్ సాహిత్య పరిధి చాలా విస్తృతం. ఇంగ్లీషు, హిందీ, సంస్కృత భాషల ప్రభావంతో వచ్చిన విశ్వకవి రచనల ప్రభావాన్ని, అలాగే ఆధునిక తెలుగుసాహిత్యంపై ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ టాగూర్ సాహిత్యం చూపిన ప్రభావాన్ని అనుశీలించడానికి ఈ సదస్సు ఉపయోగపడుతుందని భావిస్తూ ఈ అంశంపై మీ పరిశోధనా పత్రాలను ఆహ్వానిస్తున్నాం. పరిశోధన పత్రాలను **PageMaker 7.0, ANU Script Manager 7.0** లో టైపుచేసి **Open file** తోపాటు **Pdf** కాపీని మెయిల్ చేయగలరు. హార్డుకాపీని, రిజిస్ట్రేషన్ ఫీజు రు. 300/- తో జనవరి 10 నాటికిగాని, అంతకు ముందుగాని పంపించుమని ప్రార్థన. జాతీయ సదస్సు సందర్భంగా మీరు గడువు తేదీలోగా పంపించిన ప్రామాణిక పరిశోధనపత్రాలను ప్రత్యేక సంచికగా ప్రారంభ సమావేశంలో ఆవిష్కరించడం జరుగుతుంది. ఈ సంచికను **ISBN** నంబరుతో ప్రచురించాలని ఆలోచన.

తెలుగు సాహిత్య చరిత్రకు సమగ్రతను చేకూర్చే దిశగా ఈ మహత్తర, బృహత్తర సదస్సు నిర్వహిస్తున్నాం. ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని, ఇప్పటివరకు తెలుగు సాహిత్య చరిత్ర దృష్టికి రాని సరికొత్త అంశాలను మీ పరిశోధన పత్రాలుగా సమర్పిస్తే, తెలుగు సాహిత్య చరిత్రకు మీవంతు సేవచేసి నిండుదనాన్ని చేకూర్చిన వారవుతారని విశ్వసిస్తున్నాం.

## ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థుల సౌలభ్యం కోసం మార్చి 2006లో ఆంధ్రప్రదేశ్ శాసన చట్టం 28 ద్వారా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పడింది. అప్పట్నుంచి మానవీయ, సాంఘిక, శాస్త్ర సాంకేతిక, వాణిజ్య విభాగాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తూ తన ప్రస్థానాన్ని సాగిస్తోంది. వందిలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రత్యక్షంగా మార్గనిర్దేశనంచేస్తూ, వేలాది మంది విద్యార్థులకు పరోక్షంగా దిశానిర్దేశనం చేస్తూ గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కొంగు బంగారంగా విలసిల్లుతోంది. రెండు జిల్లాల్లోని కళాశాలల అభివృద్ధికి సమర్థులైన అధికారుల మార్గదర్శకత్వంలో ముందడుగువేస్తోంది. మహాభారత రచనకు శ్రీకారం చుట్టిన ప్రథమాంధ్ర మహాకవి నన్నయ పేరుమీదుగా ఆవిర్భవించిన ఈ విశ్వవిద్యాలయంలో 2011లో తెలుగుశాఖ ప్రారంభమై తెలుగు భాషా, సాహిత్యాల వికాసానికి విశేష కృషిచేస్తోంది.

సాహిత్యవికాసంలో భాగంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త సారథ్యంలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జాతీయసదస్సును నిర్వహిస్తున్నాం.

**కన్వీనర్**

**డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్**

సహాయ ఆచార్యులు - తెలుగుశాఖ

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

రాజమహేంద్రవరం - 533 296

చరవాణి : 94909 21345

**Email: varaprasadkvnd@gmail.com**